అమరజీవి పొట్టి శ్రీరాములు ధన్యజీవి

రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం తరతరాలకు నిలిచిపోతోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆయన ధన్యజీవి అని పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేకమైన రాష్ట్రం ఉండాలన్న భావనతో పొట్టి శ్రీరాములు ప్రాణాలకు లెక్కజేయకుండా చేసిన త్యాగం చిరస్మరణీయమని చెప్పారు. ఆయ త్యాగఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి బాటలో పురోగమిస్తోందని చెప్పారు. ఏటా నవంబరు ఒకటిని రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ మాలేపాటి హరిప్రసాద్, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్ మాట్లాడారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘాల కో–ఆర్డినేటర్ మద్దాళి శేషాచలం, ఆతుకూరి పూర్ణచంద్రరావు, కొల్లా గురునాధగుప్తా, ముప్వల శ్రీనివాసగుప్తా, తూనుగుంట్ల సుబ్బారావు, చుండూరు సాయి, గట్ట నాగేశ్వరరావు, కర్పూరపు రఘునాధగుప్తా, చక్కా చంద్ర, నూకల ఆదిత్య, సీవీ రమణ, నంబూరి బ్రహ్మం, పొన్నూరు భాస్కర నారాయణరావు, కొమ్మూరి నాగకృష్ణకుమార్, కోట కిశోర్, గోనుగుంట్ల రాము, మద్ది రామకోటేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేరం సంజీవరెడ్డి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మేకల రవికుమార్, గుంటూరు కృష్ణ, షేక్ మీరావలి పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే శివకుమార్

కొల్లిపరలో..

కొల్లిపర: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొల్లిపర మెయిన్‌రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు, గ్రామపెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు కాజా సుబ్బారావు, కార్యదర్శి చుండూరు కె.రత్నం, ఆర్యవైశ్య సంఘ నాయకులు మాజేటీ నాగకుమార్, మునగాల నవీన్, సుగ్గల సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవాలి –కమిషనర్ జశ్వంతరావు

తెనాలిఅర్బన్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను అందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

అమరజీవి ఆత్మార్పణతోనే ఆంధ్ర రాష్ట్రం

తెనాలి: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, ఆయన చేసిన త్యాగం వల్లే రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్‌బేగ్, పసుపులేటి మురళీకృష్ణ, షేక్ జాకీర్‌హుస్సేన్, హరిదాసు గౌరీశంకర్, దివ్వెల మధుబాబు, కోట పున్నారావు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ జశ్వంతరావు, ఉద్యోగులు


పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

గంగలో విషనాగులు పుస్తకావిష్కరణ

తెనాలి: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, తెనాలి ప్రచార విభాగం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక కొత్తపేటలోని పెన్షనర్ హాలులో ఏర్పాటైన ప్రత్యేక సభలో ×గంగలో విషనాగులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాజీవ్ మల్హోత్రా ఆంగ్లంలో రాయగా, డాక్టర్ బి.సారంగపాణి తెలుగులో అనువదించి ప్రచురించిన ఈ పుస్తకాన్ని ప్రియదర్శిని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ చైర్మన్ చందు రామారావు ఆవిష్కరించారు. రచయిత డాక్టర్ బి.సారంగపాణి ముఖ్యవక్త కాగా, చేబ్రోలులోని సెయింట్ మేరీస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి డీన్ అవ్వారు లత, భారత్ వికాస్ పరిషత్ యేపూరి హరిపూర్ణప్రసాద్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ త్రిపురమల్లు హనుమత్ ప్రసాద్, కవుతరపు రామచంద్రరావు, నాగలింగం శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు.

15న విజయవాడలో ప్రజా రక్షణభేరీ

తెనాలిటౌన్: ప్రత్యామ్నాయ ఆలోచనలను ప్రజలలో పెంపొందించేందుకే సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోఈ నెల 15న విజయవాడలో ప్రజా రక్షణభేరీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొల్లిపర బాబూ ప్రసాద్ తెలిపారు. చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం పోస్టర్‌లను ఆవిష్కరించారు. ప్రజా రక్షణభేరీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పాల్గొంటారని చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు షేక్ హుస్సేన్‌వలీ, పి.జోనేష్, వెంకటసుబ్బయ్య, ఎం.సాంబశివరావు, ఏసోబు, రాంబాబు, పవన్‌తేజ, శంకర్, వర్ధన్, నాగేశ్వరరావు, రాజేష్, వెంకట్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు చెంచుపేటలో మెడికల్ క్యాంప్

తెనాలిఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని గురువారం చెంచుపేటలోని రత్నశ్రీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 33వ సచివాలయం పరిధిలోని ప్రజలకు ఇక్కడ వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెడికల్ క్యాంప్ కొనసాగుతుందని చెప్పారు. అవకాశాన్ని ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.

ఐఎంఏ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం



తెనాలిరూరల్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెనాలి శాఖ నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ జె.విజయలక్ష్మి, కార్యదర్శిగా వి.పావని ప్రియాంక, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ అనిల్‌కుమార్, కోశాధికారిగా డాక్టర్ కె.శ్యామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఐఎంఏ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు



ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు గ్రామంలోని విఘ్నేశ్వరుడికి ఆశ్వయుజ బహుళ చవితిని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అర్చకుడు ఉమాపతిశాస్త్రి స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, గరికతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. అనంతరం ఉండ్రాళ్లు నివేదన కావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పైప్‌లైన్ క్లీనింగ్ పనులు



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని 15వ వార్డులో బుధవారం కార్పొరేషన్ సిబ్బంది తాగునీటి పైపులైన్ల క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. 15 రోజులకు ఒకసారి పంప్‌హౌస్ నుంచి ఏర్పాటు చేసిన పైపులైన్లలోనికి బ్లీచింగ్ పంపించి పైపులైన్ల క్లీనింగ్ చేపడుతున్నామని దానిలో భాగంగా బుధవారం 15వ వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ముందస్తుగా కార్పొరేషన్ నీటిని వినియోగించుకునేవారికి నీటిని వినియోగించవద్దని సమాచారం అందించామని, క్లీనింగ్ అయిన పైపుల ద్వారా వచ్చిన వేస్ట్‌ను అవుట్‌లెట్ ద్వారా బయటకు పంపినట్లు వారు తెలియజేశారు.

గురుభక్తి, త్యాగనిరతికి నిదర్శనం ఏకలవ్యుడు

నెహ్రూనగర్: గురుభక్తి, త్యాగనిరతికి ఏకలవ్యుడు నిలువెత్తు నిదర్శనమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్ పేర్కొన్నారు. నాజ్ సెంటర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రోణాచార్యుని మీద గురుభక్తితో ఆయన విగ్రహాన్నే గురువుగా భావించి అత్యుత్తమ విలుకానిగా ఏకలవ్యుడు ఖ్యాతిని పొందాడని తెలిపారు. గురువు కోరిన వెంటనే ఏ మాత్రం సంకోచం లేకుండా విలువిద్యకు కీలకమైన తన బొటన వేలునే గురువుకి కానుకగా అందించిన త్యాగధనుడని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మితపద్మజ, విగ్రహ కమిటీ సభ్యులు కె. వెంకటేశ్వర్లు, కొండారెడ్డి శ్రీనివాసరావు, కుందనాటి సంజయ్ బాబు, మేడ శ్రీనివాసరావు, తోకల రామకృష్ణ, దేవరవాయి రామారావు, అన్నంపల్లి వెంకట పద్మారావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

తెనాలిఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ రేణుక పేర్కొన్నారు. చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. స్పెషలిస్ట్ వైద్యులు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ యదునందన్, మున్సిపల్ ఏసీపీ సుబ్బారావు, డీపీఎంఓ జంగం శ్యామ్ పాల్గొన్నారు.


వృద్ధురాలికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలు

కేఎల్‌యూలో ఎన్‌ఎస్‌ఎస్ జోనల్ స్థాయి ఎంపికలు ప్రారంభం

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ జోనల్ స్థాయి ఎంపికలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లను జోనల్ స్థాయిలో ఎంపిక చేసి వెస్ట్‌జోన్ తరఫున 40 మందిని వచ్చే ఏడాది ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు పంపుతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఒకటి నుంచి 10వ తేదీ వరకు ఇక్కడ నిర్వహిస్తున్న ఎంపికల్లో పాల్గొనేందుకు ఆరు రాష్ట్రాల నుంచి 200 మంది బాలికలు హాజరయ్యారని పేర్కొన్నారు. కేఎల్‌యూ ప్రొ చాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతమీదే ఆధారపడి ఉందని అన్నారు. కార్యక్రమంలో యువశాఖ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి సైదా నాయక్, సిబ్బంది ఎన్.సంజయ్, కేఎల్‌యూ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఏపీ, తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ

వ్యర్థాల నిర్వహణ ఆధునిక పద్ధతుల పరిశీలన

యూనిడో ప్రతినిధులతో కలిసి విదేశాల్లో పర్యటిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: ది ఇంటర్నేషనల్ వియన్నా ఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్‌లో భాగంగా స్వీడన్ లోని స్వీడిష్ ఎన్విరాన్మెంట్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లను యునిడో ప్రతినిధులతో కలసి నగర కమిషనర్ కీర్తి చేకూరి పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ, క్లీన్ సిటీల నిర్వహణలో భాగంగా అక్టోబర్ 29 నుంచి నవంబర్ 5 వరకు స్వీడన్, ఆస్ట్రియాల్లో పర్యటిస్తున్న కమిషనర్ స్వీడన్‌లోని స్టాక్ హోంలో స్వీడిష్ ఎన్విరాన్మెంట్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్, వాటర్ ఇన్నోవేషన్ సెంటర్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఎనర్జీ ప్లాంట్లలో వ్యర్థాల నిర్వహణలో అనుసరిస్తున్న ఆధునిక విధానాలు, వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే నివాసాలు, సంస్థల నుంచి ప్లాంట్‌లకు వ్యర్థాలు తరలించడం, కార్మికులతో కాకుండా యంత్రాలతో వ్యర్థాలను తడి, పొడి, ప్లాస్టిక్, ఇతర వస్తువులుగా వేరు చేయడం, వాటిని తిరిగి ఉపయోగపడే వస్తువులుగా మార్చే విధానాన్ని పరిశీలించారు. అనంతరం నేరుగా ఇళ్ల దగ్గర నుంచి వ్యర్థాల సేకరణ చేసే విధానాన్ని తెలుసుకున్నారు. లింకోపింగ్ యూనివర్సిటీ బృందంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌కి సంబంధించి వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు.


బృంద సభ్యులతో కలసి ప్లాంటును పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

సీఐ మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరణ



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సీఐగా మల్లికార్జునరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చీరాల వన్‌టౌన్‌లో విధులు నిర్వహిస్తూ, బదిలీపై విచ్చేశారు. ఆయన రాకను పురస్కరించుకుని సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఇప్పటివరకు సీఐగా బాధ్యతలు నిర్వహించిన శేషగిరిరావు చీరాలలో బాధ్యతలు చేపట్టేందుకు వెళ్లారు.


జలమయమైన పట్టణంలోని బోసురోడ్డు

బోస్‌రోడ్డు జలమయం

ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలకు సేదతీరేందుకు అన్నట్టుగా బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు అర్ధగంటకుపైగా కురిసిన వర్షం ఉపశమనం కలిగించింది. రోడ్లు జలమయమయ్యాయి. పట్టణ, పరిసరాల్లోని కొంత విస్తీర్ణంలోనే కురిసిన వర్షంతో అక్కడి పంటచేల దాహం తీర్చినట్టయింది.

– తెనాలి

క్రీడాలతో మానసిక ఉల్లాసం



తెనాలిఅర్బన్: క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని తెనాలి రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడల ప్రాధాన్యత తగ్గటం బాధకరమన్నారు. అందరు క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని భాష్యం స్కూల్‌లో పోటీలను ప్రారంభించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇన్‌చార్జి ఎం.హృదయరాజ్, ప్రిన్సిపాల్ పి.రాము, ఛాంప్ హెచ్ఎం జిగర్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌దాసు, వ్యాయమ ఉపాధ్యాయులు డి.రాజేష్, ఐ.నరేష్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాలకవర్గం, అధికారులు పాటుపడాలి



పెదకాకాని: గ్రామాభివృద్ధి, కనీస వసతులు కల్పించడాన్ని పాలకవర్గం, స్థానిక అధికారులు బాధ్యతగా తీసుకోవాలని డీపీవో కె. శ్రీదేవి తెలిపారు. మండలంలోని వెనిగండ్లలో కుంటుపడుతున్న అభివృద్ధిపై విచారణ చేసేందుకు బుధవారం ఆమెతో పాటు డీఎల్‌పీవో లక్ష్మణరావు గ్రామానికి వచ్చారు. గ్రామ పంచాయతీలో గత కొంతకాలంగా సర్పంచి, ఉప సర్పంచి వర్గాల మధ్య విభేదాలు తారస్థాయికి చేరడంతో అభివృద్ధి పనులతో పాటు పలు బిల్లులు తీర్మానం లేక నిలిచిపోయాయి. విభేదాల కారణంగా ఇప్పటికే నలుగురు పంచాయతీ కార్యదర్శులు వెళ్లిపోగా, ప్రస్తుతం అగతవరప్పాడు ఈవో హరిబాబు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పరిస్థితులపై సర్పంచి వేల్పుల శ్రావణి కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెనిగండ్లకు వచ్చిన డీపీవో కె. శ్రీదేవి, ఇరువర్గాలతో పాటు పంచాయతీ బోర్డు సభ్యులనూ విచారించారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై పంచాయతీ సిబ్బందితో మాట్లాడారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో సర్పంచి వేల్పుల శ్రావని, ఉప సర్పంచి కొండమడుగుల వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మున్నంగి నాగరాణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

తెనాలిటౌన్: బాల్య వివాహాలు చేయడం నేరమని హాఫ్‌పేట గ్రామ సర్పంచి తలమాల యర్రయ్య తెలిపారు. రూరల్ మండలం హాఫ్‌పేటలో బుధవారం చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో సర్పంచి యర్రయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి కె.ఇందు మాట్లాడుతూ బాలలందరూ బడికి వెళ్లి చదువుకునే విధంగా చూడాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, వీఆర్వో శ్రీనివాస్, ఏఎన్ఎం ఉమ, విద్య, సంక్షేమ సహాయకురాలు చంద్రిక, అంగన్‌వాడీ కార్యకర్తలు అనూష, సుజాత పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

తెనాలిఅర్బన్: బాల్య వివాహాలు చేయటం చట్టరిత్యా నేరం అని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ పి.ఉషారాణి పేర్కొన్నారు. బాల్య వివాహాలపై బుధవారం చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అడపిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లవానికి 21 సంవత్సరాల వయస్సు నిండకుండా వివాహాలు చేయకూడదని చెప్పారు. అలా చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అనంతరం ఆమె అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రైట్స్ ఎడ్వకసి ఫౌండేషన్ ప్రతినిధి కంచర్ల రజని, షేక్ పర్వీన్ సుల్తానా, ఆరోగ్య విస్తరాధికారి అందే బాలచంద్రమౌళి, టీబీ సూపర్‌వైజర్ పి.రవికుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచి యర్రయ్య

పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు బొమ్మదేవర మృతి


వెంకటేశ్వరరావు (ఫైల్)

తెనాలి: పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి, సామాజిక ఉద్యమకారుడు బొమ్మదేవర వెంకటేశ్వరరావు(76) హఠాన్మరణం చెందారు. స్థానిక నాజరుపేటలోని స్వగృహంలో మంగళవారం రాత్రి పొద్దుపోయాక గుండె పోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సంఘ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ముందురోజే సన్నాహాలు పూర్తి చేశారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లా పునాదిపాడు. తెనాలికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు పీవీకే రావుప్ సోదరిని వివాహం చేసుకున్నారు. అప్పట్నుండి తెనాలిలోనే స్థిరపడ్డారు. వృత్తిరీత్యా కృష్ణాజిల్లాలోని విజయ డెయిరీలో పనిచేశారు. విశ్రాంత జీవితం తర్వాత పూర్తికాలం సామాజిక ఉద్యమ కార్యక్రమాలకు అంకితమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్‌లో సుదీర్ఘకాలంగా కీలక బాధ్యతలు వహిస్తున్నారు. మహాప్రస్థాన సేవాసమితి కార్యదర్శిగా ఆరేళ్లు పనిచేశారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శిగా పలు ఆరోగ్య అవగాహన సదస్సులను నిర్వహణలో పాల్గొంటూ వచ్చారు. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలిసిన వెంటనే ఆయా సంఘాల నాయకులు మొవ్వా సత్యనారాయణ, దరిశి శివకోటేశ్వరరావు, మాచిరాజు రామకృష్ణమూర్తి, మహాప్రస్థాన సేవాసమితి కార్యదర్శి జెట్టి శివరామకృష్ణప్రసాద్, ఆయా సంస్థల నాయకులు వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సాయంత్రం భౌతికకాయానికి పుష్పాంజలి సమర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. వీరితో పార్టీ నాయకులు వీరిశెట్టి భాస్కర్, తాడిబోయిన రమేష్, కౌన్సిలర్లు షేక్ ఇస్మాయిల్, యాతాటి అనిల్, అక్కిదాసు కిరణ్ ఉన్నారు.

అవినీతిరహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలి

- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరావు
- రావెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

రావెల(తాడికొండ): అవినీతి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరావు అన్నారు. విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా తాడికొండ మండలం రావెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సే నో టు కరప్షన్ కమిట్ టు ది నేషన్ అనే అంశంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమగ్రతా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం చిన్నారులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీవీ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీవీఎస్ నాగేశ్వరరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షేక్ సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.


రావెల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

అనుబంధ ఆహారంతోనే ఆరోగ్యం

బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన



నిడుముక్కల(తాడికొండ): గర్భిణులు, బాలింతలు తగిన అనుబంధ ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు సూచించారు. గ్రామీణ అవగాహన, అనుభవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన అనంతరం వారు గర్భిణులు, బాలింతలతో పాటు 6 – 23 నెలల చిన్నారులకు అందించాల్సిన అనుబంధ ఆహారం అందించే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విశ్వనాథ్, వంశీ, మహేష్, అభిలాష్, ప్రేమ్ కుమార్ అంగన్‌వాడీ కార్యకర్త ఏసు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.